

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV


STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 10 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 11, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# విలవిలలాడుతున్న విశ్వవిద్యాలయాలు !

విద్యాసంస్థలకు నిధులు లేక అల్లాడుతున్నారు

అయ్యో సారు మేమేం చేయాలి

అల్లాడుతున్న పెన్షనర్స్

విశ్వవిద్యాలయాలే సొంత నిధులతో జీతాలు ?

చెల్లించుకునే పరిస్థితి

మిగతా విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వానికి పట్టింపు లేదా

నిధుల కేటాయింపులో పక్షపాతం దేనికి

1996లో తెలంగాణ ఉద్యమంపై పట్టు బిగించిందే కాకతీయ విశ్వవిద్యాలయం

విద్యాసంస్థలపై విభిన్న నిర్ణయాలు దేనికి మంచిది

అన్ని విశ్వవిద్యాలయాలకు సమన్యాయం చేయాలి

అన్ని విశ్వవిద్యాలయాలలో పేరుకుపోతున్న విద్యార్థుల ఫీజుల బకాయిలు : డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీల పరిస్థితి అత్యంత దయనీయమైన స్థితిలోనికి నెట్టు వేయబడి నాయని డాక్టర్ బరిగెల శివ విశ్వ విద్యాలయాలలోని పలు సమస్యలను సమాజం దృష్టికి లేవనెత్తారు. ముఖ్యంగా అన్ని విశ్వవిద్యాలయాలలో నాలుగు నెలలుగా పెన్షనర్స్ జీతాలు సొంత యూనివర్సిటీల సొమ్ముతో పెన్షన్స్ పొందుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన గ్రాండ్స్ సకాలంలో రాకపోవడంతో విశ్వవిద్యాల యాలలోని అంతర్గత నిధులతో నాలుగు నెలలుగా నెట్టుకు వస్తున్నారన్నారు. బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

- మిగతా 2లో..

## నేడే తొలి విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్




కట్టుదిట్టమైన భద్రతల మధ్య జరుగుతున్న ఎన్నికలు

పకడ్బందీ ఏర్పాట్ల కోసం తనాముఖమైన పోలీసు సిబ్బంది

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు పడుతున్నారు

ప్రజల్ని ప్రలోభాలకు గురి చేస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే

ఎన్నికల పోలింగ్ కేంద్రాల దగ్గర భద్రత సిబ్బంది కఠినంగా వ్యవహరించాలి

ఓటు హక్కు అనేది మన బాధ్యత దాన్ని తప్పకుండా ఉపయోగించుకోవాలి

యోగ్యులకు ప్రాధాన్యతను ఇవ్వండి

నిరుపయోగులను గుర్తించండి

గ్రామాలు బాగుండాలంటే కిందకుబడే నాయకులు సమర్థవంతులై ఉండాలి : డాక్టర్ బరిగెల శివ

2

## అమీర్‌పేట కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

అమీర్‌పేట మైత్రీవనంలోని శివమ్ టెక్నాలజీస్ కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

విద్యార్థులందరూ సురక్షితంగా బయటపడటంతో తప్పిన పెను ప్రమాదం

బ్యాటరీలు పేలడం వల్లే మంటలు చెలరేగినట్టు ప్రాథమిక అంచనా

కోచింగ్ సెంటర్లలో భద్రతా ప్రమాణాలపై మరోసారి మొదలైన చర్చ

ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2



## మీరు నాకు చెప్పొద్దు..



2

నా అనుభవం 30 ఏళ్లు!

రాహుల్ పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం

మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా

ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ

గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా



## ఉస్మానియాకు వరాల జల్లు

నిధుల మంజూరులో నిన్ను మనసు చాటుకున్న సీఎం

108 సంవత్సరాల ఉస్మానియా చరిత్రలో వెయ్యి కోట్లు ం ప్రకటించడం మొదటిసారి

ప్రపంచ దేశాలు ఉస్మానియా వైపు చూస్తున్నాయి


ఉస్మానియా విద్యార్థుల జీవితాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

నయవంచన చేయడం రాకనే నేరుగా వచ్చి వెయ్యి కోట్లు ప్రకటించాను."సీఎం"

ఉస్మానియా విసి ఆచార్య కుమార్ ఎంతో పట్టున్న అధికారి

కలిసికట్టుగా విశ్వవిద్యాలయాల విద్యను బలోపేతం చేసుకుందాం

ఉస్మానియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అమీర్‌పేట కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**అమీర్‌పేట మైత్రీవనంలోని శివమ్ టెక్నాలజీస్ కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం**

**విద్యార్థులందరూ సురక్షితంగా బయటపడటంతో తప్పిన పెను ప్రమాదం**

**బ్యాటరీలు పేలడం వల్లే మంటలు చెలరేగినట్టు ప్రాథమిక అంచనా**

**కోచింగ్ సెంటర్లలో భద్రతా ప్రమాణాలపై మరోసారి మొదలైన చర్చ**

**ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**హైదరాబాద్, డిసెంబర్ 11 (జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ నగరంలోని అమీర్‌పేట మైత్రీవనంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఈ ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో విద్యార్థులందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే... మైత్రీవనంలోని శివమ్ టెక్నాలజీస్ అనే కోచింగ్ సెంటర్‌లో ఉదయం 10 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీలు పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. మంటలు, దట్టమైన పొగలు వ్యాపించడంతో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, సెంటర్‌లోని విద్యార్థులందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వందలాది కోచింగ్ సెంటర్లకు నిలయమైన అమీర్‌పేటలో ఈ ప్రమాదం జరగడం ఆందోళనకు గురిచేసింది.

# మీరు నాకు చెప్పొద్దు..

**నా అనుభవం 30 ఏళ్లు!**

**రాహుల్ పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం**

**లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం**

**మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా**

**ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ**

**చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ**

**గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా**

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%ా×=%)పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.




# విలవిలలాడుతున్న విశ్వవిద్యాలయాలు

మొదటి పేజీ తరువాయి

ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం 1000 కోట్లు ప్రకటించడం ఉస్మానియా చరిత్రలో మొదటిసారిగా అత్యంత విలువైన సొమ్మును విద్యాభివృద్ధి కోసం కేటాయించిన గొప్పతనాన్ని చాటుకున్నారని అభినందించారు.అదే సందర్భంలో మిగతా విశ్వవిద్యాలయాల స్థితిగతులను అభివృద్ధి పరచడం కోసం కనీస వసతుల సౌకర్యాల అభివృద్ధి కొరకు నిధుల కొరత ఎంతో ఉందని ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరమన్నారు.సరిగ్గా 8 నెలల కింద అన్ని విశ్వవిద్యాలయాల నుండి అభివృద్ధికి సంబంధించిన డిపిఆర్ నివేదికలను తెప్పించుకొనిన ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం నిత్యవసరాల అభివృద్ధి కోసంమైనా నిధులు మంజూరు చేయకపోవడం విశ్వవిద్యాలయాల అభివృద్ధి మరుగున పడుతుండడంతో పాటు విద్యాసంస్థలు వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నాయన్నారు.అకాడమిక్స్ ద్వారా విశ్వవిద్యాలయాల లోపల సమకూర్చబడుతున్న నిధులను ప్రతి విశ్వవిద్యాలయం హాస్టల్స్ ఖర్చులకు ఉపయోగిస్తున్నారని దానివల్ల అన్ని విశ్వవిద్యాలయాలలోని విభాగాలన్నీ అభివృద్ధి చెందకుండా కుంటుపడిపోతున్నాయన్నారు. ప్రతి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు బువ్వ పెడుతున్నారు తప్ప మౌలిక వసతులు కల్పించడానికి వీలు కావడం లేదని విశ్వవిద్యాలయాలలోని ఆర్థిక స్థితిగతులు ఘంటాపదంగా చెబుతున్నాయన్నారు.ప్రతి విశ్వవిద్యాలయంలో మహిళా విద్యార్థినిల పరిస్థితి ఘోరంగా తయారైందని బంజర్ దొడ్డిలో పశువుల లెక్క ఒక్కొక్క రూమును 10 నుండి 15 మందికి కేటాయిస్తూ విద్యార్థినిల అనారోగ్యాల పాలవడానికి కారకులవుతున్నారన్నారు.ప్రతి విశ్వవిద్యాలయంలో ప్రహరీ గోడలు లేకపోవడం వల్ల అన్ని విశ్వవిద్యాలయాలలో అసాంఘిక కార్యకలాపాలు యదేచ్ఛగా సాగుతున్నాయని ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి మత్తు పానీయాలు యూనివర్సిటీలను శాసిస్తున్నాయన్నారు.అన్ని విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల క్రమశిక్షణ తప్పడానికి ప్రధాన కారణం విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలను కల్పించకపోవడమేనన్నారు.ప్రతి విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు కోటి ఆశలతో వాళ్ళ పిల్లల్ని యూనివర్సిటీలో చదువుల కొరకు జాయిన్ చేయిస్తూ ఉండగా విద్యార్థులకు మాత్రం భద్రత లేకుండా పోతుందని దాని మూలంగానే విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ శాతం అసాంఘిక వ్యవస్థల్లోనికి ఆకర్షితులయ్యే విధంగా విశ్వవిద్యాలయాలలో పాలనలన్నీ కొనసాగుతున్నాయన్నారు.యూనివర్సిటీలే ఉద్యోగులకు జీతాలు చెల్లించుకుంటూ ఆయా యూనివర్సిటీలలోని జీతాల పైసలను ట్రెజరర్ అకౌంట్స్ లోనికి జమ చేస్తూ ప్రభుత్వాలు జీతాలు చెల్లిస్తున్నట్లుగా తెగ బిల్డప్పులు చేస్తున్నారన్నారు.ప్రభుత్వాల నుండి రావాల్సిన గ్రాంట్స్ నిధులను అకౌంట్స్ రూపంలో తర్జుమా జరిగిన సొమ్మును ఆధారాలతో సహా బయటపెట్టాలని డిమాండ్ చేశారు.అన్ని యూనివర్సిటీలలో వికలాంగుల విద్యార్థిని విద్యార్థులకు సరియైన కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేని దుస్థితిలో నేటి యూనివర్సిటీలు వర్ధిల్లుతుండడం ఎంతో విచారకరమన్నారు.ముక్కుకోసిన మునుపటోడే నయం అన్నట్టుగా పొమ్మనకుండానే పొగబెట్టే చర్యలు చేపడుతున్నట్లుగా ప్రతి విశ్వవిద్యాలయంలో నెలకొల్పబడిన సమస్యలు పెద్ద ఎత్తున మొత్తుకుంటున్నాయన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లోని వీసీలు అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు లేక దిక్కుతోచని పరిస్థితుల్లో టైంపాస్ చేస్తున్నారని గుర్తు చేశారు.ప్రధానంగా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేని కారణంగా యూనివర్సిటీల వీసీలు ఎలాంటి సందర్భాల్లో నైనా ముఖ్యమంత్రిని కలిసే వీలులేక సెక్రటేరియట్లో క్లర్కుల చుట్టూ ప్రదర్శనలు చేసే పరిస్థితులు తలెత్తబడ్డాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం క్రియాశీలక పాత్ర పోషించిన విశ్వవిద్యాలయాలలో కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి వరుసలో ఉంటుందని ఎవరు గుర్తించిన గుర్తించకపోయిన చరిత్ర ఆధారాలు చెబుతున్నాయన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొనసాగిన మలిదశ ఉద్యమం ఎక్కువ శాతం ఉస్మానియా పరిధి వరకే కొనసాగగా కాకతీయ విశ్వవిద్యాలయంలో కొనసాగిన ఉద్యమం రాజకీయ నేతలకు ముచ్చెమటలు పట్టించిందని మర్చిపోవద్దన్నారు.ఉద్యమకారుల జీవితాలు బాగుపడేది ఎన్నడో తెలియదు గానీ ప్రస్తుతం విశ్వవిద్యాలయాలకు కావలసిన నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.లేని పక్షాన సమస్యల వలయంలో చిక్కుబడిపోతున్న విశ్వవిద్యాలయాలు మరింత దినస్థితిలోనికి నెట్టివేయబడతాయని ఒక్కానించి చెప్పారు.అన్నిటికన్నా ప్రధానంగా ప్రతి విశ్వవిద్యాలయంలో అధికార పదవులను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా దోచుకుంటున్న అధికారులను మాత్రం ఆయా విశ్వవిద్యాలయాలలో వీసీలు రిజిస్ట్రార్లు,ప్రిన్సిపాల్ లు ఓఎస్డిలు,కీచకులు అడ్డగోలుగా కాపాడుతున్నారని వాటి వల్ల విశ్వవిద్యాలయ సొమ్మంతా అవినీతిమయం అవుతుందని తీవ్రంగా మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలను ఉన్నపాటుగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యూనివర్సిటీకి 500 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి తక్షణ కర్తవ్యంలో భాగంగా ఆదుకోవాలని తెలియజేశారు.

# నేడే తొలి విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్






**కట్టుదిట్టమైన భద్రతల మధ్య జరుగుతున్న ఎన్నికలు**

**పకడ్బందీ ఏర్పాట్ల కోసం తనాముఖమైన పోలీసు సిబ్బంది**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు పడుతున్నారు**

**ప్రజల్ని ప్రలోభాలకు గురి చేస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే**

**ఎన్నికల పోలింగ్ కేంద్రాల దగ్గర భద్రత సిబ్బంది కఠినంగా వ్యవహరించాలి**

**ఓటు హక్కు అనేది మన బాధ్యత దాన్ని తప్పకుండా ఉపయోగించుకోవాలి**

**యోగ్యులకు ప్రాధాన్యతను ఇవ్వండి**

**నిరుపయోగులను గుర్తించండి**

**గ్రామాలు బాగుండాలంటే కిందకుబడే నాయకులు సమర్ధవంతులై ఉండాలి**

**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలంగాణ రాష్ట్రంలో నేడు జరగబోయే తొలి విడత సర్పంచ్ ఎన్నికలకు గాను రాష్ట్ర పోలీస్ శాఖ అన్ని జిల్లా కేంద్రాలలో గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారని డాక్టర్ బరిగెల శివ విశ్వాసాన్ని ప్రకటించారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలను ఓట్ల కోసం ప్రలోభాలు పెడుతున్న నాయకులపై పలు కేసులు నమోదైనాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు శాంతియుతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి సానుకూలమైన ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు.చాలా చోట్ల ప్రభుత్వానికి ఒకరకంగా ప్రతిపక్షానికి మరోరకంగా ఆంక్షలు కొనసాగించబడుతున్నాయని ఎక్కువగా వినిపిస్తున్నప్పటికీ ప్రజలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుగ్రహించిన ఓటు హక్కు అనే ఆయుధాన్ని కేవలం గ్రామ అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని నాయకులను సర్పంచులుగా ఎన్నుకునే క్రమంలో నిజాయితీపరులను యోగ్యులను ఎన్నుకొని గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు.ప్రభుత్వం తరఫున నైనా ప్రతిపక్షం తరఫునైనా చదువుకున్న వాళ్లను పరిజ్ఞానవంతులను గ్రామం పట్ల సమాజం పట్ల రాష్ట్రం పట్ల అంకితభావం కలిగిన మనస్తత్వం కలిగిన వ్యక్తులను గ్రామ సర్పంచులుగా ఎన్నుకొని రాష్ట్ర ప్రజల నిజాయితీని కనపరచాలని సూచించారు.ప్రలోభాలకు గాని పైసల ఆశకు గాని ఏమాత్రం లొంగకుండా ప్రజలు ఉపయోగించుకునే ఓటులో ఎంతో నిజాయితీని కనపరచాలని ఓటు హక్కు అనేది మన బాధ్యతగా గుర్తెరిగి దానినీ వినియోగించుకునే క్రమంలో నిజాయితీని చాటి చెప్పామని సమాజం గుర్తించే విధంగా ప్రజలు వాళ్ళ శక్తియుక్తుల్ని ప్రదర్శించాలన్నారు.ఒక్కసారి వేసే ఓటు హక్కు గ్రామాన్ని ఐదు సంవత్సరాలు నడిపించే సర్పంచిని ఎన్నుకుంటున్నామన్న సంగతిని ఎవరు మర్చిపోకూడదన్నారు.నేడు ఉదయం నుండి కొనసాగుతున్న ఎన్నికల పట్ల గ్రామస్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు ఎన్నికల అధికారులు రిటర్నింగ్ అధికారులు పోలీసు అధికారులు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ప్రజలు ఓట్లు వేసుకునుటకు హక్కులు కల్పించాలని ప్రత్యేకంగా తెలిపారు.

# ఉస్మానియాకు వరాల జల్లు

**నిధుల మంజూరులో నిన్న మనసు చాటుకున్న సీఎం**

**108 సంవత్సరాల ఉస్మానియా చరిత్రలో వెయ్యి కోట్లు ప్రకటించడం మొదటిసారి**

**ప్రపంచ దేశాలు ఉస్మానియా వైపు చూస్తున్నాయి**

**ఉస్మానియా విద్యార్థుల జీవితాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**నయవంచన చేయడం రాకనే నేరుగా వచ్చి వెయ్యి కోట్లు ప్రకటించాను."సీఎం"**

**ఉస్మానియా విసి ఆచార్య కుమార్ ఎంతో పట్టున్న అధికారి**

**కలిసికట్టుగా విశ్వవిద్యాలయాల విద్యను బలోపేతం చేసుకుందాం**

**ఉస్మానియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

ఉద్యమ కాలంలో ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు ఆకాంక్షించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చారిత్రాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయానికి గత వైభవం తీసుకురావడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జారీ అయిన ఉత్తర్వులను విడుదల చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్, డిజైన్లను విద్యార్థుల సూచనల కోసం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 108 సంవత్సరాల చరిత్ర కలిగి దేశంలోనే అత్యంత పురాతన యూనివర్సిటీల్లో 7 వ స్థానం, దక్షిణ భారత దేశంలో 3 వ ప్రాధాన్యత కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అలనాటి స్ఫూర్తితో భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకునే క్రమంలో అందరినీ కలవాలని వచ్చానని చెప్పారు. "గుండె నిండా అభిమానంతో యూనివర్సిటీకి వచ్చా. ఆర్ట్స్ కాలేజీ ముందు నిలబడి విశ్వవిద్యాలయ అభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికలు రచించడానికి వచ్చాను.ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఇక్కడికి వచ్చా.సమాజానికి ఏ సమస్య వచ్చినా యూనివర్సిటీ విద్యార్థులు కదలడం వల్లే ఆ సమస్యకు పరిష్కారం లభించింది. అందులో తెలంగాణ ఉద్యమం కూడా. ఉద్యమాలతో విద్యార్థులు ఏమీ ఆశించలేదు. వారు స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కావాలని అడిగారు. యూనివర్సిటీని కాలగర్భంలో కలపడానికి కొందరు కుట్రలు పన్నారు. ఉస్మానియా ప్రపంచానికి దిక్సూచిలా గొప్పగా ఎదగాలన్నది నా సంకల్పం. విద్య ఒక్కటే అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుంది. వెనుకబాటు నుంచి బయటపడేస్తుంది. ఆత్మగౌరవం పెరుగుతుంది. తల్లిదండ్రుల్లో ఆనందం నింపుతుంది. చదువుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలి. సమస్యలొచ్చినప్పుడు నిటారుగా నిలబడి కొట్లాడండి. ప్రపంచాన్ని నడిపించగలరని నిరూపించాలి. నిబద్ధతతో కృషి చేయండి. ఇక్కడున్న వారిలోనే రేపు ఇలాంటి వేదిక నుంచి మాట్లాడే అవకాశం రావొచ్చు. మీలో కొందరు నాయకులై రాష్ట్రాన్ని పాలించాలని కోరుకుంటున్నా.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. నిజమైన సంక్షేమం పేద వాడికి చేరాలి. సామాజిక సమస్యలపై శాశ్వత పరిష్కారం కావాలని మేం ప్రయత్నిస్తున్నాం. ప్రతి బడిలో వినిపించాల్సిన 'జయ జయహే తెలంగాణ..' గీతం గత పదేళ్లుగా తొక్కి పెడితే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని రాష్ట్ర గీతంగా మార్చాం. బహుజనుల తెలంగాణ తల్లిని ఆవిష్కరించాం. 30-40 ఏళ్లుగా రగిలిన వర్గీకరణ అంశం దళిత బిడ్డల మధ్య విభజన రేఖను గీసింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన చేయలేదు. ఈ సామాజిక సమస్యను పరిష్కరించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ. గడిచిన వందేళ్లుగా ఈ దేశంలో బలహీన వర్గాల లెక్కలు లేవు. ప్రభుత్వం ఆలోచన చేసి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ కుల రాజకీయ గణన పూర్తి చేశాం. తద్వారా కేంద్రంపై ఒత్తిడి పెరిగి 2026 లో చేపట్టే జన గణనలో ఆ అంశాన్ని చేర్చారు.దళితులు, ఆదివాసీలు, గిరిజనులు. బడుగు బలహీన వర్గాలు, రైతులు, మహిళలు నిండుమనసుతో ఆశీర్వదిస్తేనే ఈ స్థాయిలో ఉన్నా. ఇలాంటి అవకాశం ఏ ఒక్కరికో వస్తుంది. అందుకే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఏదైనా చేయాలన్న సంకల్పం నాలో ఉంది.మనకు విద్య అందుబాటులో ఉంది కానీ నాణ్యమైన విద్య అందకపోవడమే సమస్య. నైపుణ్యం కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేరుతో వేర్వేరుగా పాఠశాల నిర్వహణ వల్ల వివక్ష ఎలా రూపుమాపగలం. అందుకే ఆలోచన చేసి విద్యార్థులంతా ఒకే క్యాంపస్ లో చదువుకోవాలన్న లక్ష్యంగా మహాత్మాగాంధీ గారి స్ఫూర్తితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ చేపట్టాం. విద్య కోసం పెట్టే ఖర్చు భవిష్యత్తరాల కోసం పెట్టుబడిగా చూస్తున్నాం. పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉంది. పరిశోధనల్లో ఇబ్బంది పడొద్దు. ప్రపంచంతో పోటీ పడాలి. ఆత్మస్థయిర్యం కోల్పోవద్దు. నాలెడ్జ్ వేరు, కమ్యునికేషన్ వేరు. నాలెడ్జ్, కమిట్మెంట్, కన్విక్షన్ దేశంలో ఏ స్థాయికి ఎదగడానికైనా ఉపయోగపడుతుంది. యూనివర్సిటీలో నియామకాలు, నిర్ణయాల్లో ఎవరి పైరవీలు ఉండవు. రాజకీయ జోక్యం ఉండదు. పైరవీ చేసే వారి ఉద్యోగం తీసేద్దాం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోండి. పిల్లల జీవితంతో ఆటలాడే హక్కు ఎవరికీ లేదు. కావలసిన సహకారం అందించే బాధ్యత మాది" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , సలహాదారులు కేశవ రావు , వేం నరేందర్ రెడ్డి , నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ ములుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ కాశీం, ప్రజా ప్రతినిధులు, పలు విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు, అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# పంచాయితీ ఎన్నికల నిర్వహణకై పకడ్బందీ ఏర్పాట్లు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, 10 డిసెంబర్ 2025(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

గ్రామ పంచాయితీ తొలి విడత ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జరగనున్న తొలి విడత పోలింగ్ సందరరేగా కమిషనరేట్ పరిధిలో 2,000 మందికి పైగా పోలీసు సిబ్బందిని ప్రత్యేక బందోబస్తు విధుల్లో నిమగ్నం చేయనున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ కమిషనర్లు 3 మంది, అదనపు డీసీపీలు 5 మంది, ఏసీపీలు 13 మంది, ఇన్స్పెక్టర్లు 28 మంది, ఎస్.ఐలు 122 మంది, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 412 మంది, కానిస్టేబుళ్లు 1,154 మంది, హోమ్‌గార్డులు 285 మంది విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ స్క్వాడ్ సిబ్బందిని కూడా వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా అదనపు డీసీపీ పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ను ఏర్పాటు చేసినట్లు, ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారి ఇంచార్జ్‌గా ఉంటారని కమిషనర్ వివరించారు. రూట్ మొబైల్ టీంలు, షాడో పార్టీలు, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ, ఏఎస్ఐతో పాటు హోమ్‌గార్డులు, కానిస్టేబుళ్లు విధులు నిర్వర్తిస్తారని చెప్పారు. ఓట్ల లెక్కింపు సమయంలో కూడా ప్రత్యేక బందోబస్తు అమలు చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుండి కమిషనరేట్ పరిధిలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ?6.04 లక్షల నగదు, 120 కేసుల్లో ?10.69 లక్షల విలువైన మద్యం సీసాలు, 46 కేసుల్లో ?1.19 లక్షల విలువ గల 322 లీటర్ల గుడుంబా, 1 లక్ష విలువ గల గంజాయి స్వాధీనం చేసినట్లు వివరించారు. ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్ కలిగిన 156 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు, గతంలో గొడవలకు పాల్పడిన రౌడీషీటర్లు, అనుమానితులపై 384 కేసుల్లో మొత్తం 2,205 మంది పై బైండోవర్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలు చేపట్టినా కఠినంగా వ్యవహరిస్తామని కమిషనర్ హెచ్చరించారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.




# బైరాంపల్లి అభివృద్ధికి అంకితభావంతో ముందుకు





**సర్పంచ్ అభ్యర్థి కల్లెబోయిన కుమారస్వామి**
**వార్డు సభ్యుడు జట్టి యుగేందర్‌తో ప్రజల్లో కొత్త ఆశలు**

**హన్మకొండ జిల్లా, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలం బైరాంపల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. గ్రామ ప్రజలు అభివ ృద్ధి పట్ల ఉన్న ఆశలతో ముందంజలో ఉండే నాయకులను కోరుకుంటున్న వేళ, గ్రామానికి సేవలందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న కల్లెబోయిన కుమారస్వామి సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దిగగా, ప్రజలకు అండగా నిలుస్తున్న జట్టి యుగేందర్ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్నారు. 2023లో గ్రామాభివ ృద్ధి కోసం విశేష నిర?యం తీసుకుంటూ ఒక ఎకరం పన్నెండు గుంటలు భూమిని (రూ. 2 కోట్లు 80 లక్షలు) గ్రామపంచాయతీకి దానం చేసి ప్రజల గౌరవాన్ని సంపాదించిన కుమారస్వామిపై అప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీల నమ్మకం ఏర్పడింది. ఆయన చేసే సేవా ద ృక్పథాన్ని గమనించి ఆ సమయంలోనే అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవ సర్పంచ్ అభ్యర్థిగా సూచించాయి. రాజకీయాల్లో 25 ఏళ్ల ప్రయాణం, 10 గ్రామాల పార్టీ అధ్యక్షుడిగా చేసిన నాయకత్వం, గ్రామ ప్రజలతో నిత్యం మమేకమై పనిచేసిన తీరు ఆయనను ప్రజల నేతగా నిలబెట్టాయి. బాధల్లో చదువుకొని డిగ్రీ పూర్తిచేసి, గ్రామ అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేయడం ప్రారంభించిన కుమారస్వామి, మత్స్యశాఖాభివ ృద్ధి, చెరువుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో ప్రత్యేక క ృషి చేశారు. గ్రామ యువత మద్యానికి బానిస కాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బైరాంపల్లిని మెల్లగా శ్రేయోమార్గంలో నడిపించారు. సర్పంచ్‌గా గెలిస్తే అభివ ృద్ధిని మరింత వేగవంతం చేస్తామని ఆయన హామీ ఇస్తున్నారు. దానం చేసిన భూమిలో క్రొత్త పంచాయతీ కార్యాలయ భవనం నిర్మించడం, గ్రామంలోని హనుమాన్ ఆలయం, పోచమ్మ గుడి అభివ ృద్ధి, మహిళా సంఘాలకు వీవో బిల్డింగ్ నిర్మాణం, రైతులు, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న దారుల్లో కొత్త రోడ్లు ఏర్పాటు, వాగు నుండి ఎల్లమ్మ పుట్ట (పొలాలకు వెళ్లే దారి) వరకు రవాణా సదుపాయం కల్పించడం వంటి పలు అభివ ృద్ధి పనులు చేపడతానని స్పష్టం చేస్తున్నారు. ఇక గ్రామ ప్రజలతో నిత్యం సమాలోచనలు చేస్తూ, గత రెండున్నర సంవత్సరాలుగా ప్రతి కుటుంబం సమస్యలతో పాటు నిలబడ్డ యువ నాయకుడు జట్టి యుగేందర్ వార్డు సభ్యుని అభ్యర్థిగా విశేష ప్రజాభిమానం సంపాదిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే తీరుతో, సేవా కార్యక్రమాల్లో ఆయన చూపుతున్న చొరవ గ్రామ యువతకు ఆదర్శంగా మారింది. గ్రామ ప్రజలు “మా కోసం తన భూమిని దానం చేసిన నాయకుడు%ొా% గ్రామానికి అభివ ృద్ధి మార్గం చూపగలిగే సర్పంచ్ అభ్యర్థి కుమారస్వామినే కావాలి” అని చెబుతుండగా, “ఎల్లప్పుడూ మా ఎదురుగానే ఉండి సహాయం చేసే మన యుగేందర్ గెలవాలి” అంటూ వార్డు సభ్యునిగా జట్టి యుగేందర్‌ను ఆశీర్వదిస్తున్నారు.

# బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో చిలుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులు, పోలీసులు సమక్షంలో సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు, పోలింగ్ సిబ్బందికి అందిస్తున్న సదుపాయాలను కమిషనర్ సమీక్షించి సూచనలు జారీ చేశారు. పౌరులు ప్రశాంతంగా, భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్




**వరంగల్ జిల్లా, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవితో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి బుధవారం సందర్శించారు. వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయం, రాయపర్తి జెడ్పిహెచ్ఎస్ లో, పర్వతగిరి తెలంగాణ మోడల్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బ ృందాలన్నీ హాజరయ్యారా లేదా కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ ద ృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. ఈ సందరరేగా ఆయా మండలాల్లో ఏర్పాటుచేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు పరిశీలించారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, నోడల్ అధికారులు సురేఖ, రవీశంకర్, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, స్థానిక అధికారులు ఉన్నారు.

# మానవ హక్కులు మనిషి రోజువారి జీవితానికి అవసరమైన మూలదారాలు

**కేయూ పాలక మండలి సభ్యులు చిర్ర రాజు గౌడ్**




**హన్మకొండ, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందరరేగా సుబెదారి లా కళాశాలలో “మానవ హక్కులు %-- % మనము ప్రతి రోజూ జీవించడానికి అవసరాలు” అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా పాల్గొన్న కే.యూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ మానవ హక్కులు మనిషి జీవించడానికి అవసరమైన మూలాధారాలని పేర్కొన్నారు. ఆహారం, నీరు, నివాసం ఎంత అవసరమో మానవ హక్కులు కూడా అంతే అవసరమని, ఇవి ప్రభుత్వం ఇచ్చే దయగానీ, కోర్టులు ప్రసాదించే వరంగానీ కాదని, పుట్టుకతోనే ప్రతి మనిషికి లభించే సహజ హక్కులని స్పష్టం చేశారు. విద్య హక్కు లేకుంటే జ్ఞానం పెరగదని, ఆరోగ్య హక్కు లేకుంటే జీవితం సురక్షితం కాదని, వ్యక్తీకరణ స్వేఛ్ఛ లేకుంటే మన అభిప్రాయాలు బయటకు రావవని చెప్పారు. మానవ హక్కులు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతిరోజూ మన జీవనంలో అమలులోకి రావాలని, ఇంట్లో మహిళకు గౌరవం ఇవ్వడం కూడా మానవ హక్కులో భాగమేనని పేర్కొన్నారు. మానవ హక్కులు అమలులో ఉన్నప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని, న్యాయం నిలుస్తుందని, ప్రజాస్వామ్యం బలపడుతుందని తెలిపారు. చివరగా మానవ హక్కులు విలాసవంతమైన మాటలు కాక, మన రోజువారీ జీవితం సాగడానికి అవసరమైన మౌలిక హక్కులని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.యూ పాలక మండలి సభ్యులు పుల్లూరు సుధాకర్, విశ్రాంత టి. విజయ్ చందర్, విశ్రాంత ఆచార్యులు సుధాకర్, మానవ హక్కుల ఫోరం తెలంగాణ కోఆర్డినేటర్ ధర్మారపు రాజ గోవింద్, కే.యూ లా డీన్ శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ చల్ల శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకర్, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్‌కు 18 రకాల గుర్తింపు కార్డులు సరిపోతాయి

**- ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



ములుగు జిల్లాలో ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు వేయడానికి 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక్కటి చూపినా సరిపోతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ఈ వివరాలను వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రతి ఓటరు తప్పనిసరిగా గుర్తింపు పత్రం వెంట తెచ్చుకోవాలని సూచించిన కలెక్టర్, ఓటర్ల సౌకర్యం కోసం అనుమతించిన గుర్తింపు కార్డుల జాబితాను వెల్లడించారు. వాటిలో ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్‌పోర్ట్, పట్టాదార్ పాస్‌బుక్, రేషన్ కార్డు, ఉద్యోగ గుర్తింపు కార్డులు, పెన్షన్ డాక్యుమెంట్, ఎస్సీ/ఎస్టీ/బీసీ కుల ధ ృవీకరణ పత్రాలు సహా మొత్తం 18 రకాల పత్రాలు ఉన్నాయి. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య బలాన్ని మరింత పెంపొందించాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు.

# పరకామణి చోరీ కేసులో చట్టప్రకారం చర్యలు

**ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ..విచారణ 16కు వాయిదా**

**అమరావతి,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**

తిరుమల పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చోరీ కేసులో ఎన్స్‌ఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొనేందుకు సీఐడీ, ఏసీబీ డీజీలకు హైకోర్టు వెసులుబాటు కల్పించింది. చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంతో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసేందుకు సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు సూచించింది. టీటీడీ అప్పటి ఏవీఎస్వో వై. సతీష్ కుమార్ పోస్టుమార్టం సర్టిఫికేట్‌ను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారాన్ని అవసరమైన మేరకు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో పంచుకోవాలని స్పష్టీకరించింది. సీఐడీ, ఏసీబీ డీజీలు దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన అనంతరం హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16కు వాయిదా వేసింది.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ సురభి వానిదేవి

**వరంగల్, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



భద్రకాళి దేవస్థానాన్ని ఎమ్మెల్సీ సురభి వానిదేవి సందర్శించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆమెను దేవస్థానం అధికారులూ, అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. పూజ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న ఆమె, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు సిద్ధేశ్వర శర్మ అమ్మవారి శేష వస్త్రంతో పాటు గాజులు, కుంకుమ, ప్రసాదాలను ఎమ్మెల్సీ వానిదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త తోనుపునూరి వీరన్న, సిబ్బంది క ృష?, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మానవతా స్ఫూర్తిహ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అసోసియేషన్ సేవా మహోత్సవం

**హైద్రాబాద్, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు విశేష స్పందనను రాబట్టాయి. ప్రతి మనిషి హక్కులను కాపాడాలనే మానవతా విలువలను సమాజంలో విస్తరింపజేసే లక్ష్యంతో, ఫౌండర్, చైర్మన్ బయ్యపనేని వెంకటేశ్వర్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పొదిలి పవన్ కుమార్, రావులపల్లి తిరుపతయ్య, సౌత్ ఇండియా సెక్రటరీ శానం రవికుమార్ మార్గదర్శకత్వంలో అన్ని జిల్లాల కమిటీ సభ్యులు ఏకతాటిపై పనిచేసి సమాజ సేవకు కొత్త దిక్సూచిని చూపారు. "మానవ హక్కులు మాటల్లో కాదుసేవల్లో కనిపించాలి" అన్న సందేశాన్ని ప్రాక్టికల్‌గా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులను పరామర్శించి పండ్లు పంపిణీ చేయడం, వారి సమస్యలు తెలుసుకొని మానసిక ధైర్యం నింపడం వంటి చర్యలు మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచాయి. చిన్న సహాయం కూడా రోగులకు ఎంత పెద్ద బలాన్ని ఇస్తుందో ఈ సేవా కార్యక్రమాలు మళ్లీ నిరూపించాయి. ఇదే సమయంలో పాఠశాలలు, కాలేజీల్లో నిర్వహించిన మానవ హక్కుల అవగాహన సదస్సులు భవిష్యత్తు తరాలకు చైతన్యాన్ని, సమానత్వ భావనను నాటాయి. విద్యార్థుల్లో కర్తవ్యం, బాధ్యత, మానవ గౌరవం వంటి విలువలను పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర వహించాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు. వృద్ధాశ్రమాల్లో అన్నదానం, దుప్పట్ల పంపిణీ, పండ్ల పంపిణీ కార్యక్రమాలు సభ్యుల సేవాభావాన్ని మరింత స్పష్టంగా ప్రతిబింబించాయి. "నేడు మా పిల్లలు వచ్చినట్లు ఉంది" అని వృద్ధులు చెప్పిన మాటలు కమిటీ సభ్యులను భావోద్వేగానికి గురి చేశాయి. వృద్ధుల కళ్ళల్లో కనిపించిన సంతోషం, సాంత్వన సభ్యులకు నిజమైన సేవా ఫలితాన్ని అందించింది. ప్రజలలో మానవహక్కుల పరిరక్షణపై అవగాహన తీసుకురావడమే కాకుండా, సాధారణ ప్రజల జీవితాల్లో ప్రేమ, సేవ, బాధ్యతలను చేరవేయడం లక్ష్యంగా అసోసియేషన్ చేపట్టిన ఈ కార్యాచరణ మూడు ప్రధాన దృక్పథాలపై కొనసాగింది రోగులకు ఆరోగ్య భరోసా, విద్యార్థుల్లో మానవ హక్కుల చైతన్యం, వృద్ధులకు ప్రేమ మరియు పరామర్శ. ఫౌండర్ బయ్యపనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "మానవ హక్కులు అంటే రాజ్యాంగం ఇచ్చిన హక్కులు మాత్రమే కాదుమనిషిని గౌరవించడం కూడా మానవ హక్కులే" అని పేర్కొన్నారు. నేషనల్ బోర్డ్ డైరెక్టర్లు పవన్ కుమార్, తిరుపతయ్య "విధి, ప్రాంతం, భాష, కులం అన్నిటికంటే ముందు మనిషితనం ప్రథమం" అని తెలిపారు. సౌత్ ఇండియా సెక్రటరీ శానం రవికుమార్ సభ్యులందరిని సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కాందారి పర్యవేక్షణలో ప్రతి జిల్లాలో కమిటీ సభ్యులు తమ సామర్థ్యానికి మించి సేవా కార్యక్రమాలను అమలు చేశారు. ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ, విద్యాసంస్థల్లో అవగాహన సమావేశాలు, వృద్ధాశ్రమాల్లో అన్నదానం, దుప్పట్లు, పండ్ల పంపిణీ వంటి సేవలు కేవలం గుర్తింపుకోసం నిర్వహించబడినవి కాదుబీ సమాజానికి తమవంతు సేవ చేయాలనే నిశ్చయంతో చేసినవని సభ్యులు తెలిపారు. మానవతా విలువలను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని జర్నలిస్ట్ డోంగ్రీ రవీందర్ అభినందనలు తెలిపారు.

## కాకతీయ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**హన్మకొండ, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

సుబేదారిలోని కాకతీయ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల ప్రాధాన్యం, సమకాలిన సవాళ్లు, న్యాయ విద్యార్థుల బాధ్యతలపై పలు వక్తలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పుల్లూరి సుధాకర్, చిర్రా రాజు, న్యాయ కళాశాల మాజీ డీన్ ప్రొఫెసర్ విజయచంద్ర, మాజీ ప్రిన్సిపల్ కే. సుధాకర్, న్యాయ విభాగ డీన్ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసీ సభ్యుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు కేవలం పుస్తకాల అధ్యయనానికి పరిమితం కాకుండా, కొత్తగా ఉద్భవిస్తున్న ఆధునిక సమాచారాన్ని, సమకాలిక సవాళ్లను తెలుసుకుని సమాజాన్ని విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేస్తూ చైతన్యవంతులుగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమానికి లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్ అధ్యక్షత వహించారు. అతిథులను డాక్టర్ ఎడ్ల ప్రభాకర్ ఆహ్వానించగా డాక్టర్ టి.సి. సుజాత వందన సమర్పణ చేశారు. యునైటెడ్ నేషన్స్ రీజినల్ స్టేట్ కోఆర్డినేటర్ డి. రాజగోవిందు తమ సంస్థ చేపడుతున్న సాధారణ కార్యక్రమాలను వివరించారు. న్యాయ విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన కల్పించేందుకు లా కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుదర్శన్, రీజినల్ కోఆర్డినేటర్ రాజగోవిందు, ప్రొఫెసర్ ఎం. శ్రీనివాస్ అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే. హరి ప్రసాద్, పద్మజ, సిహెచ్. శ్రీనివాస్, లక్ష్మణ్, వేదశ్రీ, రీసెర్చ్ ఫెలోస్ రఘురాం, లూనావత్ రమేష్, అలాగే న్యాయ శాస్త్ర యూజీ-పీజీ విద్యార్థులు, మానవ హక్కుల కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో వరి కొనుగోలుపై పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్

**ములుగు, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఖరీఫ్ 2025-26 వానాకాలం సీజన్‌లో రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని మద్దతు ధర క్రింద కొనుగోలు చేయడానికి ములుగు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. గత వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు సీజన్‌తో పోలిస్తే ఈ సీజన్‌లో మరింత సమర్థవంతమైన ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ సారి రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పరిమాణం గణనీయంగా పెరిగిందని, ధాన్యం నిల్వ, రవాణా, బస్తాల సరఫరా, తార్పాలిన్ కవర్లు వంటి సదుపాయాలన్నీ ముందస్తుగానే లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గత సీజన్‌లో 201 కొనుగోలు కేంద్రాలు పనిచేయగా, ఈ సారి 185 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2024-25 లో 43,896 మెట్రిక్ టన్నుల ధాన్యం అందుకోగా, ఈ సీజన్‌లో రైతులు 59,269 మెట్రిక్ టన్నులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారు. 17 శాతం తేమతో వచ్చిన ధాన్యం 38,628 మెట్రిక్ టన్నుల నుంచి 43,804 మెట్రిక్ టన్నులకు పెరిగింది. మిల్లులకు రవాణా చేసిన పరిమాణం 38,553 మెట్రిక్ టన్నుల నుండి 43,731 మెట్రిక్ టన్నులకు పెరిగిందని వివరించారు. మద్దతు ధర కింద చెల్లించిన మొత్తం 49.30 కోట్ల నుండి 71.67 కోట్లకు పెరిగిందని, బోనస్ చెల్లింపులు కూడా సక్రమంగా జరుగుతున్నాయని చెప్పారు. కొనుగోలు కేంద్రాలకు పంపిన తార్పాలిన్ కవర్లు, ఖాళీ బస్తాల సంఖ్యను కూడా ఈ సారి గణనీయంగా పెంచినట్టు వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు ఎదురైతే రైతులు జిల్లా ఫిర్యాదుల కేంద్రం టోల్ ఫ్రీ నంబర్ 9347416178 కు లేదా పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ టోల్ ఫ్రీ నంబర్లు 180042500333 / 1967లకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## ముమ్మిడివరం గురుకులంలో ఉద్రిక్తత

**ఉపాధ్యాయుల సస్పెన్షన్‌పై విద్యార్థినుల ఆందోళన**



**ముమ్మిడివరం, డిసెంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

ముమ్మిడివరంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల వసతిగృహంలో ఇటీవల పదో తరగతి విద్యార్థిని అదృశ్యమైన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ సంఘటన అనంతరం పాఠశాలలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రిన్సిపాల్ డి. శారద, ఉపాధ్యాయినీ లోవ కుమారిలను విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. ఈ ఇద్దరి సస్పెన్షన్‌ను నిరసిస్తూ గురుకుల విద్యార్థినులు గురువారం ఉదయం నుంచి ఆందోళనకు దిగారు. తరగతులను బహిష్కరించిన వారు పాఠశాల గేటు ఎదుట రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. సస్పెన్షన్ ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో పాఠశాల నుంచి బయటకు రావడానికి ప్రయత్నించిన ప్రిన్సిపాల్ శారదను విద్యార్థినులు అడ్డుకున్నారు. "మేడమ్ వెళ్లొద్దు%ొ% మేము మిమ్మల్ని వదలము" అంటూ కొందరు విద్యార్థినులు కన్నీరు పెట్టుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. ఒక విద్యార్థిని చేసిన తప్పిదానికి ఎలాంటి సంబంధం లేకుండా, క్రమశిక్షణతో బోధన అందించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం అన్యాయమని విద్యార్థినులు ఆరోపించారు. సస్పెన్షన్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని వారు డిమాండ్ చేశారు. నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు తమ ఆందోళనను విరమించబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల పరిసరాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.

## దళిత హక్కులే మానవ హక్కులు

**ఓటు ఆయుధాన్ని సక్రమంగా వినియోగిద్దాం**
**రాజ్యాంగ వజ్రోత్సవాల్లో భాగంగా మానవ హక్కుల దినోత్సవం : డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

**హసన్‌పర్తి, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**




భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు మనకుకల్పించిన కరుణలు కాదని, ఇవి ప్రతి పౌరుడూ గర్వంగా స్వీకరించాల్సిన మౌలిక హక్కులు అని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ స్పష్టం చేశారు. దళిత హక్కులే అసలు మానవ హక్కులని, వాటి కోసం చేతులెత్తి నినదించే సమయం ఇదేనని పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో రాజ్యాంగ వజ్రోత్సవాలలో భాగంగా అంబేద్కర్ విగ్రహం ముందు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంని డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కు మనకు అమూల్యమైన ఆయుధం. దానిని దుర్వినియోగం కాకుండా, సమాజానికి నిలబెట్టే సరైన నాయకులను ఎన్నుకునేలా సక్రమంగా వినియోగించుకోవాలి. రాజ్యాంగాన్ని మతతత్వ శక్తుల కుట్రల నుండి కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంరాజ్యాంగంలో కల్పించిన ఈ విలువలను సంరక్షించాల్సింది మనమే అన్నారు. మనిషిని మనిషిగా చూడకుండా శతాబ్దాలుగా కొనసాగించిన మనుధర్మ వ్యవస్థే మానవ హక్కుల ఉల్లంఘనకు మూలమని, అలాంటి అన్యాయానికి ఎదురుగా సామూహికంగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, నాయకులు శ్రీనివాస్, కుమార్, రాజు, కిరణ్, మరియ, సుశీల, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలులో 100శాతం ఫలితాలు సాధించాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**



**హసన్‌పర్తి, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని యూపీఎస్సీ ఆరోగ్య కేంద్రంలో సోమవారం డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సమగ్ర సమీక్ష జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ రామ్ భార్గవ్ కాగా, డాక్టర్ కృతిక, డాక్టర్ భరత్, డాక్టర్ మానస, డాక్టర్ మల్లేశం, డాక్టర్ సురేష్, డాక్టర్ విజయ, డాక్టర్ సాయి శ్రీ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మానసిక నిపుణుడు కూడా హాజరై సూచనలు అందించారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ "ప్రతి ఆరోగ్య కార్యకర్త తమ తమ టార్గెట్లను పూర్తిచేసి 100 శాతం ఫలితాలు సాధించాలి. ముఖ్యంగా ఎన్.సి.డి, టీబీ, ఇతర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి," అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మి, రూథమ్మతో పాటు ఇతర సిబ్బంది, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ జనార్దన్ కూడా సమావేశంలో హాజరయ్యారు.

## ఎన్నికల వ్యయంపై అభ్యర్థులకు అవగాహన

**మూడు మండలాల్లో సదస్సులు**




**హన్మకొండ, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, ఖర్చుల నియంత్రణ, లెక్కలు నిర్వహణపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు హనుమకొండ జిల్లా పరిధిలోని నడికూడ, దామెర, శాయంపేట మండలాల్లో బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. దామెరలో జరిగిన సదస్సులో జిల్లా ఎన్నికల పరిశీలకులు దేవేందర్, ఎంపీడీవో కల్పన, ఇతర అధికారులతో కలిసి అభ్యర్థులకు ఎన్నికల వ్యయ నిబంధనలు, ఖర్చుల నమోదు విధానం, అనుమతించని ఖర్చులు వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా శాయంపేట, నడికూడ మండలాల్లో నిర్వహించిన సదస్సుల్లో వరుసగా ఎంపీడీఓ ఫణిచంద్ర, రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అభ్యర్థులు చట్టపరమైన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఖర్చుల రికార్డులు సరైన సమయంలో సమర్పించాలంటూ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రభావవంతంగా ఉంటాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## అభివృద్ధి, సమానత్వం, స్థిరత్వం.. పింగిళిలో జాతీయ స్థాయి చర్చలకు వేదిక

**ప్రొఫెసర్ బి. చంద్రమౌళి**



**హన్మకొండ, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలోని రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 11%-%12 తేదీలలో రెండు రోజులపాటు జరగనున్న జాతీయ స్థాయి రాజనీతి శాస్త్ర సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధికారికంగా ప్రకటించారు. "ఇండియా ఏ2047: రియలైజింగ్ ది విజన్ ఆఫ్ ఎ డెవలప్డ్, ఈక్విటబుల్ అండ్ సస్టైనబుల్ రిపబ్లిక్" అనే అంశంపై ఈ సదస్సు నిర్వహించబడనుంది. ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ, పింగిళి కళాశాల విద్యార్థుల మేధోసంపత్తి అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలుస్తోందని తెలిపారు. కళాశాలలో నియమితంగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సులు విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు విస్తృతమైన జ్ఞానాన్ని అందిస్తూ, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో కూడా అనేక సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, వాటి ప్రభావం విద్యార్థుల్లో స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. సదస్సు కన్వీనర్ డా. యం. శామ్యూల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఐసీఎస్సార్, టిజీచీఈ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సు, భారతదేశం స్వాతంత్ర్యం పొందిన 100 ఏళ్ల సందర్భంలో భావితరాలకు అభివృద్ధి, సమాన అవకాశాలు, రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించడమే లక్ష్యమని వెల్లడించారు. విద్యావేత్తలు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొని ప్రయోజనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. డి. సురేష్ బాబు, అకాడమీ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, అధ్యాపకులు డా. కె. శ్రీనివాస్, డా. డి. రామకృష్ణ, డా. బి. యుగంధర్, డా. పి. పద్మ, పీడీ సుజాత, డా. రేణుకతో పాటు ఇతర వి భా గా ధి వ తు లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# శాస్త్రవేత్తలే సమాజ మార్గదర్శకులు..





**కేయూ రిజిస్ట్రార్ ప్రో. వి. రామచంద్రం**
**కాకతీయ విశ్వవిద్యాలయంలో నోబెల్ ప్రైజ్ డే సంబరాలు విజయవంతంగా ముగిసాయి**

**హన్మకొండ, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ హాల్‌లో స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆధ్వర్యంలో, డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి అధ్యక్షతన నిర్వహించిన రెండు రోజుల "నోబెల్ ప్రైజ్ డే సెలబ్రేషన్స్" విజయవంతంగా ముగిశాయి. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ, "కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థుల అకడమిక్ స్పిరిట్ ఎంతో గొప్పది" అని ప్రశంసించారు. ప్రతి ఆవిష్కరణ, సృజన మానవ అభివృద్ధికి దారితీయాలని, విద్యార్థుల జిజ్ఞాసను వెలికి తీస్తే ప్రపంచ సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల మేధస్సే "పవర్ ఆఫ్ ఐడియాస్" కు పునాదని అన్నారు. విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబిలీ సందర్భంగా ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, వాటి నిర్వహణలో అధ్యాపకుల కృషిని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి మాట్లాడుతూ, మొత్తం 11 విభాగాల నుంచి 300 పైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని, ఈ సంబరాలను విద్యార్థులే నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అన్ని విభాగాల అధిపతులకు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లకు ధన్యవాదాలు తెలిపారు. కాంపస్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ, పరిశోధనతోనే దేశం పురోగమిస్తుందని, ఆవిష్కరణలు మానవ అవసరాలను తీర్చే దిశగా ఉండాలని సూచించారు. ఫార్మసీ విభాగ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, పాండెమిక్ సమయంలో భారత్ ప్రపంచానికి వ్యాక్సిన్లు అందించిన విశేష సేవను గుర్తుచేశారు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, భారతదేశం అనేక నోబెల్ శాస్త్రవేత్తలను ప్రపంచానికి అందించిన శాస్త్ర భూమి అని పేర్కొన్నారు. వరంగల్ ఎన్ఐటీకి చెందిన ఆచార్య రాజ విశ్వనాధం యువత తమ ప్రతిభను దేశ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధాన అతిథుల చేతుల మీదుగా అందజేశారు. పోస్టర్ ప్రెజెంటేషన్, వక్తృత్వ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులతో పాటు మొత్తం 60 మంది విద్యార్థులకు మెడల్స్, పుస్తకాలు బహుమతులుగా అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ వెలేర్ ఆఫీసర్లు డాక్టర్ నిరంజన్, డాక్టర్ టి. రాధిక, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే పోలింగ్ - హనుమకొండ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి





**హన్మకొండ, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. భీమదేవరపల్లి, కమలాపూర్ మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆమె బుధవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ వారీగా పోలింగ్ సిబ్బంది కేటాయింపు, పోలింగ్ సామగ్రి పంపిణీ, వాహనాల ఏర్పాటు, సిబ్బందికి భోజన సదుపాయాలపై కలెక్టర్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. రూట్లు ఆలాట్ చేసి జోనల్, రూట్ ఆఫీసర్ల సమన్వయంతో పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, అనంతరం 2 గంటలకు కౌంటింగ్ జరగనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. 90% ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశామని, ఓటర్లు స్వఛరేదంగా ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 69 గ్రామ పంచాయతీల్లో 5 ఏకగ్రీవం, 64కి పోలింగ్ జరుగనుంది. 153 వార్డులు ఏకగ్రీవం, 505 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు. 14 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జడ్పీ సీఈవో రవి, తహసిల్దార్లు రాజేష్, సురేష్ కుమార్, ప్రత్యేకాధికారులు అనసూయ, నరసింహస్వామి తదితరులు పరిశీలనలో పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్యం విక్రయాలపై నిషేధం - ఎక్సైజ్ శాఖ ఆదేశాలు



**హైద్రాబాద్, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంబంధిత మండలాల్లోని అన్ని వైన్ షాపులు, బార్లు మరియు మద్యం అందించే రెస్టారెంట్లను మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశించింది. ఎన్నికల ముందు రోజు సాయంత్రం 5 గంటల నుంచే నిషేధం అమల్లోకి రానుంది. డిసెంబర్ 11 ఎన్నికల కోసం: డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి 11న లెక్కింపు పూర్తయ్యే వరకు, డిసెంబర్ 14 ఎన్నికల కోసం: డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి 14న ఫలితాలు వచ్చే వరకు, డిసెంబర్ 17 ఎన్నికల కోసం: డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి 17న లెక్కింపు పూర్తయ్యే వరకు... ఈ కాలంలో మద్యం విక్రయాలు పూర్తిగా నిషేధితమని, ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

## శాతవాహన కామర్స్ కళాశాలలో ఎత్నిక్‌డే సందడి

**మన ఆచార వ్యవహారాలు కాపాడుకోవాలి : ఉపకులపతి**
**సంస్కృతి, సాంప్రదాయాలే మూల స్తంభాలు**





**కరీంనగర్, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్య మరియు వ్యాపార నిర్వహణ కళాశాలలో ప్రతీవర్షంలా నిర్వహించే "ఎత్నిక్ డే" ఈసారి కూడా ఘనంగా జరిగింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్, తన సతీమణితో కలిసి సాంప్రదాయ దుస్తుల్లో హాజరై కృషా?ష్టమి ప్రతీక ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులాపతి మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు తమ సాంప్రదాయాలను కాపాడుకొని, వాటి ద్వారా జాతి గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు. పండుగల ద్వారా సాంస్కృతిక విలువలను ప్రచారం చేస్తూ భిన్నత్వంలో ఏకత్వ భావనను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ మాట్లాడుతూ వినాయక చవితి, దసరా, దీపావళి, క్రిస్మస్, రంజాన్, బతుకమ్మ, సంక్రాంతి వంటి పండుగలు భారత సాంస్కృతిక సమ్మేళనానికి ప్రతీకలని, ఈ సంప్రదాయాలను తరతరాలకు తీసుకెళ్లడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, కార్యక్రమ అధ్యక్షులు డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ ఎత్నిక్ డే తమ కళాశాల వార్షిక ఆచారంగా మారిందని, విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా. డి. సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత, అధ్యాపకులు డా. నజిముద్దీన్ మున్వర్, డా. పద్మావతి, డా. శ్రీవాణి, డా. కృష? కుమార్, డా. తిరుపతి, డా. మనోజ్ కుమార్, డా. నరేష్, డా. పరశురాం, సావిత్రి తదితరులు పాల్గొన్నారు. పట్టు చీరలు, ధోవతులు, కుర్తాలు, పైజామాలు తదితర సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు%--%విద్యార్థినులు పాల్గొని రకరకాల పిండి వంటకాలతో కార్యక్రమాన్ని మరింత అందంగా మార్చారు.

## వైద్యాధికారులు ప్రతి వారం ఆరోగ్య కార్యక్రమాలు సమీక్షించాలి

**డాక్టర్ ఏ. అప్పయ్య**





**హన్మకొండ, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి వారం క్రమబద్ధంగా సమీక్షించాలని వైద్యాధికారులకు డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య ఆదేశించారు. బుధవారం ఆయన డీఎంహెచ్ఓ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారులతో కలిసి పట్టణ పరిధిలో వడ్డేపల్లి, శాయంపేట, జీఎంహెచ్ వద్ద ఉన్న పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం, పెద్దమ్మ గడ్డ, లష్కర్‌సింగారం, బోడగుట్ట, హసన్‌పర్తి పీహెచ్సీల్లో సమీక్ష నిర్వహించారు. సాయంత్రం కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో టిబి ముక్త భారత్ అభియాన్, మాతా%--%శిశు సంక్షేమం, ఎన్సిడి, ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు తదితర వాటి లక్ష్యాలు, వాటి సాధనపై ఏఎన్ఎంల వారీగా సమీక్షించారు. లక్ష్యాలను చేరుకోలేని వారికి ఒక వారం గడువు ఇవ్వగా, పనితీరులో నిర్లక్ష్యం చూపిన వారిపై శాఖాపరమైన చర్యలకు వెనకాడబోమని డీఎంహెచ్వో హెచ్చరించారు. నవంబర్ 21న నిర్వహించిన సమీక్ష అనంతరం పట్టణ పరిధిలో టిబి స్క్రీనింగ్ శాతం మెరుగుపడిందని, అదే ఉత్సాహంతో కొనసాగించాలని సూచించారు. ఏఎన్సీ రిజిస్ట్రేషన్లలో ప్రపోర్షనేట్ లక్ష్యానికి అనుగుణంగా ఇప్పటికే 80శాతం నమోదు జరిగిందని, ఈ నెలాఖరుకి 100శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. ఎన్సిడి, ఇతర ఆరోగ్య కార్యక్రమాల ఆన్‌లైన్ నమోదు విషయంలో నెట్‌వర్క్ సమస్యలు, ట్యాబ్లెట్ పరికరాలు, ఆధార్ కార్డుల కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నట్టు ప్రోగ్రాం అధికారులు, డీఎంహెచ్వో దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని డాక్టర్ అప్పయ్య భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీనా పాల్గొన్నారు.

## నాన్నకు ప్రేమతో పొలంలో నారుగా అమరిన తండ్రి పేరు



**మహబూబాబాద్ జిల్లా, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కొత్తగూడ మండలం వెలుబెల్లి గ్రామానికి చెందిన అల్లాడి రాజు తన తండ్రి అల్లాడి ఎల్లయ్యను కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో కోల్పోయాడు. తండ్రి మరణం ఏ కొడుకుకైనా తట్టుకోలేని బాధే. ఆ బాధను ప్రేమగా మార్చి తండ్రికి అంకితమైన అపూర్వ స్మరణను రాజు అందరికీ చూపించాడు. తన చిన్నప్పటి నుంచి తండ్రి చేసే పొలపు పనులను దగ్గరగా గమనిస్తూ వచ్చిన రాజు%ాౕ% అదే పొలంలో తండ్రి పేరును 'నారుగా' వేసి అభివృద్ధి చేస్తున్నాడు. పొలంలో పచ్చగా మొలిచిన వరి నారుతో "ఎల్లయ్య " అన్న పేరును తీర్చిదిద్దిన ఈ ప్రత్యేక నివాళి గ్రామస్థుల్లో భావోద్వేగాన్ని రేకెత్తిస్తోంది. తండ్రి పట్ల కొడుకు చూపిన ఈ అపార ప్రేమ, వ్యవసాయ నేలపై నారుగా మారి మురిసిపోతుండటం స్థానికంగా అందరికీ హృదయానందాన్ని కలిగించింది. తండ్రి స్మరణను ఇంత హృద్యంగా ప్రతిబింబించిన అల్లాడి రాజు చర్య ప్రస్తుతం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## రేపు కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ ఇండక్షన్ ప్రోగ్రామ్

**హన్మకొండ, డిసెంబర్ 11 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ ఆధ్వర్యంలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్‌ను రేపు (డిసెంబర్ 12, శుక్రవారం) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 10.00 గంటలకు విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహించబడనుంది. కాంపస్ కాలేజీలో ప్రవేశాలు పొందిన పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని ప్రిన్సిపాల్ కోరారు.

# నేటి పంచాయతీ పోరుకు పోలీసుశాఖ భారీ బందోబస్తు



**ఎల్కతుర్తి, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

తొలి విడత పంచాయతీ ఎన్నికలు నేడు జరుగుతున్న నేపథ్యంలో ఎల్కతుర్తి మండలంలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. మండలంలోని 20 పంచాయతీలలో రెండు ఇప్పటికే ఏకగ్రీవం కాగా, మిగతా 18 పంచాయతీల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు గ్రామాల వారీగా ప్రత్యేక బందోబస్తు విధించినట్లు ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్, ఎస్సై అకినపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఒక అదనపు అడ్మిన్ డీసీపీ, మొబైల్%-%రూట్ ఆఫీసర్లుగా 6 మంది ఎస్సైలు, స్ట్రైకింగ్ ఫోర్స్‌లో ఇద్దరు సీఐలు, ఎనిమిది మంది కానిస్టేబుళ్లు పనిచేయనున్నారు. ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ కింద ఒక ఏసీపీ, ఇద్దరు కానిస్టేబుళ్లు, స్టాటిస్టికల్ బందోబస్తు కోసం ఇద్దరు ఎస్సైలను నియమించారు. అదనంగా 20 మంది ఏఆర్ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, 43 మంది కానిస్టేబుళ్లు, 19 మంది హోంగార్డులు విధుల్లో పాల్గొంటారు. మొత్తం మీదగా ం 1 అడ్మిన్ డీసీపీ, 1 ఏసీపీ, 2 సీఐలు, 8 ఎస్సైలు, 20 ఏఎస్సైలు%-%హెడ్ కానిస్టేబుళ్లు, 83 కానిస్టేబుళ్లు, 19 హోంగార్డులు ం మొత్తం 114 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల విధులను నిర్వహించనున్నారు. కేశవాపూర్, దండేపల్లి గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి అక్కడ అదనపు బందోబస్తును నెలకొల్పినట్లు అధికారులు తెలిపారు.

**పోలీసు సిబ్బందికి ఎన్నికల శిక్షణ..**

ఎల్కతుర్తి మండలంలో ఎన్నికల విధుల్లో నియమితులైన పోలీసు సిబ్బందికి మండల కేంద్రంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నియమావళి, ప్రవర్తనా నియమాలు, పోలింగ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అదిషనల్ అడ్మిన్ డీసీపీ రవికుమార్, కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి సూచనలు అందించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, ఎటువంటి అల్లర్లు, గొడవలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్, ఎస్సై అకినపల్లి ప్రవీణ్ కుమార్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# కమలాపూర్ పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**ఎన్నికల భద్రతా వాతావరణానికి సంకేతం**





**కమలాపూర్, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు కమలాపూర్ పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అద్భుతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పనిగట్ల ప్రాంతం నుండి బస్టాండ్ వరకు ప్రధాన రహదారుల మీదుగా సాగిన ఈ మార?్చతో పట్టణం మొత్తం ఎన్నికల వాతావరణంలో జాగ్రత్తల సందేశం స్పష్టంగా ప్రతిధ్వనించింది. ఫ్లాగ్ మార్చ్ లో అడ్మిన్ అడిషనల్ డీసీపీ రవి, ఏసీపీ సీసీఎస్ సదయ్య, ఏసీపీ కాజీపేట్ పింగిలి ప్రశాంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. వీరితో పాటు పలువురు కీలక అధికారి లు, ట్రాఫిక్ విభాగ సిబ్బంది, లా అండ్ ఆర్డర్ సిబ్బంది కలిపి 50 మంది పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు. పట్టణంలోని ముఖ్య వీధులు, క్రాస్ రోడ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా పోలీసులు నడుచుకుంటూ ఫ్లాగ్ మార?్చ నిర్వహించగా, స్థానిక ప్రజలు కూడా ఆసక్తిగా వీక్షించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల భాగంగా ఈ ఫ్లాగ్ మార?్చ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజల్లో భరోసా కలిగించడం, చట్టసువ్యవస్థ పట్ల పోలీసుల కట్టుదిట్టమైన సిద్ధతను ప్రదర్శించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. అలాగే పోలింగ్ రోజున పట్టణంలో ఎక్కడైనా గుంపులు గుమికూడకుండా, అనుమానాస్పద కదలికలు ఉంటే వెంటనే స్పందించేందుకు ప్రత్యేక టీంలను సిద్ధంగా ఉంచినట్టు వెల్లడించారు. ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు ఎన్నికల భద్రతపై నమ్మకం పెంపొందడంతో పాటు, శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సందేశం ఇచ్చారు. పట్టణంలోని ప్రతి ఓటరు ప్రశాంతంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని వర్గాల పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించారు.

# గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వమే భరోసా : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు






**హసన్ పర్తి, 10 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డితో కలిసి ప్రజల నుండి విజయం సాధించేందుకు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అభివ ృద్ధి, సంక్షేమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ, కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సాయం, సన్నానికి 500 రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు రైతుల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నిర?యాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు ప్రజా ప్రభుత్వం నిబద్ధతను చూపిస్తున్నాయని తెలిపారు. గ్రామ అభివ ృద్ధి మన చేతుల్లోనే ఉందని, అభివ ృద్ధి కావాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. మడిపల్లి గ్రామంలో అభ్యర్థి చిర్ర విజయ్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తే మరొక 50 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రహదారులు, గుడి, బడి భవనాల అభివ ృద్ధి, ఎస్సీ కమ్యూనిటీ హాల్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కొత్త పింఛన్లు, బీటీ రోడ్లు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ శివారులో క్రికెట్ స్టేడియం ఏర్పాటు కోసం చేస్తున్న పోరాటాన్ని గుర్తుచేశారు. బీసీ గౌడ బిడ్డ విజయ్ కుమార్‌ను కత్తెర గుర్తుపై గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతసాగర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి రామంచ వెన్నెలకు మద్దతు ప్రకటిస్తూ, గెలిస్తే 50 ఇందిరమ్మ ఇళ్లు అదనంగా మంజూరు చేస్తామని, మహిళా సాధికారత కోసం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. అనంత పద్మనాభ స్వామి గుడి అభివృద్ధికి ఇప్పటికే 50 లక్షల రూపాయలు, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా మొత్తం 1 కోటి రూపాయల నిధులు మంజూరు చేశామని వివరించారు. జయగిరి గ్రామంలో పల్లె దయాకర్‌ను గెలిపిస్తే గ్రామానికి మరో 30 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల కోసం కమ్యూనిటీ హాల్, బతుకమ్మ ఆడుకునే స్థలాన్ని సర్వే చేసి మంజూరు చేయిస్తామని చెప్పారు. కోతుల బెడద, నీటి సమస్య, పల్లె దవాఖాన, ఇతర సమస్యలను విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా, అభివ ృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. సీతంపేట గ్రామంలో తోకల వసంత%--%లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే మరొక 50 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు గారు ప్రకటించారు. గ్రామ అనుసంధాన రహదారులన్నీ పూర్తి చేయించినట్లు, గ్రామానికి 2 కోట్ల రూపాయలతో ప్రధాన రహదారి మంజూరు చేశామని తెలిపారు. మహిళల బతుకమ్మ చీరలపై ప్రతిపక్షం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రజలందరూ వసంత%--%లక్ష్మారెడ్డికి ఓటు వేసి అభివ ృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సందరరేగా ప్రతిపక్షం పట్ల విమర్శలు కూడా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాగరాజు, ఎర్రబల్లి దయాకర్ రావుపై తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజల సమస్యల కంటే సినిమాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టడంతో గత ఐదు సంవత్సరాల్లో అభివ ృద్ధి జరగలేదని విమర్శించారు. మనవరాలి వయస్సున్న అభ్యర్థిపై ఓడిపోయి ఇప్పటికీ సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తప్పుడు మాటలు మాట్లాడటం ప్రజలు సహించరు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# పంచాయితీ అధివృద్ధి అధికారిగా కార్యదర్శులు

**డిప్యూటి సిఎం పవన్‌కు ఉద్యోగుల కృతజ్ఞతలు**

**అమరావతి,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్‌శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, రేవు ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.


# తిరుమలలో దుపట్టా మోసం

**దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి**

**విరుద్దంగా వ్యవహరించిన నాటి మండలి**

**మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**తిరుపతి,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**



తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికులతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు. నేను గతంలో చెప్పినట్లుగా హిందువులను లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ చెప్పారు.

# బాలికల్లో మానవ హక్కులపై చైతన్యం

**కస్తూరిబా కాలేజీలో సదస్సు**





**ఎటపాక, 10 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వరల్డ్ హ్యూమన్స్ డే సందర్భంగా ఏఎస్ఆర్ జిల్లా ఎటపాక మండలంలోని కస్తూరిబా జూనియర్ కళాశాలలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫౌండర్ అండ్ నేషనల్ చైర్మన్ బయపనేని వెంకటేశ్వర్లు, నేషనల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ పొదిలి పవన్ కుమార్, రావులపల్లి తిరుపతయ్య మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు విద్యార్థులకు మానవ హక్కుల ప్రాముఖ్యత, వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. భారతదేశం మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా మానవ హక్కుల రక్షణ అత్యవసరమని, సమాజంలో ఎక్కడైనా హక్కుల ఉల్లంఘనలు గమనించినప్పుడు స్పందించడం ప్రతి పౌరుడి బాధ్యతని వారు సూచించారు. కళాశాలలో చదువుతున్న బాలికలకు మానవ హక్కులపై స్పష్టమైన అవగాహన పెంపొందిస్తూ, "మానవత్వం నిలబడేది మనం ఒకరిని ఒకరు గౌరవించినప్పుడే" అని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉమెన్స్ వింగ్ జనరల్ సెక్రటరీ పాలేపు భవాని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉమెన్స్ వింగ్ చైర్మన్ గంపల కుమారి, తెలంగాణ ఉమెన్స్ వింగ్ స్టేట్ చైర్మన్ ప్రియా శెట్టి పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచారు.

# విశాఖలో జెన్ జెడ్ పోస్టాఫీస్

**విశాఖపట్నం,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**

నేటి తరం యువతను పోస్టాఫీస్‌కు కనెక్ట్ చేసేలా విశాఖలోని ఏయూలో జెన్ జెడ్ పేరుతో పోస్ట్ ఆఫీస్ ప్రారంభమైంది. జెన్ జెడ్‌లో ఫ్రీ వైఫై సౌకర్యం, టెలివిజన్, సృజనాత్మకమైన ఆలోచనలు వ్యక్తం చేసేలా రూపకల్పన చేశారు. పోస్టాఫీస్ సేవలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సులభంగా తెలుసుకోవచ్చు. నేటితరం యువతకు మరింత చేరువకావాలనే ఉద్దేశంతో జెన్ జెడ్ పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశామని పోస్టుమాస్టర్ సతీష్ వెల్లడించారు.

# పల్లెలే దేశానికి వెన్నెముక

**అధికారుల పనితీరుతోనే గ్రామాల పటిష్టం**
**ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా**
**ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు**
**ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం**
**పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటి సీఎం పవన్**

**అమరావతి,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**

పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతలు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్శదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ స్ఫూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించామన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఓరుగల్లులో తొలి విడతకు రంగం సిద్ధం

**గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రచారం**
**వరంగల్ కమిషనరేట్ నుంచి పర్యవేక్షణ**

**వరంగల్,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**

ఓరుగల్లులో మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియడంతో గురువారం పల్లెపోరు జరగనుంది. ఉమ్మడి ఓరుగల్లులోని ఆరు జిల్లాల్లోని కలెక్టర్లు పోలింగ్ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల పరిధిలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుంచి పోలీస్ బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు. భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ఎస్పీలు భద్రతపై ఫోకస్ పెట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. లోకల్‌బాడీ ఎలక్షన్లలో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రచారం మంగళవారం ముగియడంతో ఓట్ల కోసం 11న బ్యాలెట్ పోరు జరగనుంది. వరంగల్ 6 జిల్లాల నుంచి మొదటి విడతలో 555 పంచాయితీలు ఉండగా, 53చోట్ల ఏకగ్రీవాలు కావడంతో మిగతా 502 చోట్ల సర్పంచ్ కోసం పోటీ ఉండనుంది. 1,749 మంది ఇందుకోసం పోటీ పడుతున్నారు. ఇక మొదటి విడతలో 4,952 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, బరిలో 8,676 మంది ఉన్నారు. 981 మంది ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల గుర్తులు లేకున్నా సర్పంచ్‌బరిలో ఉన్న అభ్యర్థి ఏ పార్టీ మద్దతుదారుడనే విషయంలో క్లారిటీ ఉంది. దీంతో పార్టీల పెద్ద లీడర్లు దీనిని సవాల్‌గా తీసుకోవడంతో చాలా పంచాయితీల్లో ప్రలోభాలు మొదలయ్యాయి. పెద్ద గ్రామ పంచాయతీలు, జనరల్ కోటా రిజర్వేషన్లు ఉన్నచోట ఓటర్లను ప్రసన్నం చేసుకోడానికి జనరల్ ఎలక్షన్ల మాదిరే 'ఓటుకు నోటు' ఫార్ములా అమలు చేస్తున్నారు. దీంతో ఇంటికో కోటర్ సీసాతో పాటు డిమాండ్ మేరకు ఓటుకు రూ.200 నుంచి రూ.500 చొప్పున పంపిణీ చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నారు.

## ప్రశాంత వాతావరణంలో సర్పంచ ఎన్నికలు

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత**

**జగిత్యాల,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**

ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత సూచించారు. అధికారుల సూచనలు పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ బీఎస్.లత తెలిపారు. మొదటి విడత మెట్‌పల్లి మండలంలో జరిగే సర్పంచ్ ఎన్నికల ఎన్నికల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పోలీస్ బృందాలను నియమించినట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను బిగించినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్‌నీతూ, పురపాలక కమిషనర్ మోహన్, తదితరులు ఉన్నారు.

## అందరూ ఓటేయడానికి రండి

**కలెక్టర్ హనుమంతరావు సూచన**

**యాదాద్రి భువనగిరి,డిసెంబర్10(జై భీమ్ న్యూస్) :**

గ్రామాల్లో ప్రజలకు సేవ చేసే మంచి వ్యక్తులను ఎన్నుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటేయడానికి రావాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయని అన్నారు. వలిగొండ, ఆత్మకూరు మండలాల్లో ఆయన పర్యటించారు. పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్?ను పరిశీలించారు. అనంతరం స్వీప్ 2025లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలంలోని సర్వేపల్లిలో మోడల్ పోలింగ్ బూత్ ని పరిశీలించారు. పోలింగ్ బూత్ ముందు పచ్చని మొక్కలతో ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు మంచి నీటి సదుపాయం, టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో నాగిరెడ్డి ఉన్నారు.

## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్,డిసెంబరు10(జై భీమ్ న్యూస్):**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు. ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

## సాధారణ ఎన్నికలను మించి స్థానిక ఎన్నికల ప్రచారం

**హామీలను గుప్పిస్తూ...సొంత ఎజెండాలతో కరపత్రాలు**
**తొలవిడతలో రాత్రివేళ్లలోనూ ఓట్లు అభ్యర్థన**

**ఆదిలాబాద్,డిసెంబరు10(జై భీమ్ న్యూస్):**

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారంతో తొలివిడత ఎన్నికల ప్రచారం ముగిసింది. గురువారం ఉదయం తొలివిడత ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రారంభంకానుంది. తొలి విడత కింద 6 మండలాల పరిధిలో 166 గ్రామ పంచాయతీలు, 1390 వార్డు మెంబర్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సొంతంగా మేనిఫెస్టోలను రూపొందిస్తూ.. ప్రచారం చేపట్టడం విశేషం. ఒప్పంద పత్రాలు, బాండ్ పేపర్లను రాసి ఇస్తున్న వైనం గతంలో ఎప్పుడూ లేదు. వివిధ రకాల ప్రలోభాలతో ఓటర్లకు ఎర వేస్తున్నారు. ప్రశాంతంగా ముగిసిన తొలివిడత ఎన్నికల ప్రచారం ముగియడంతో రాత్రి వేళల్లో నేరుగా కలుసుకుని ఓటును అభ్యర్థించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అభ్యర్థులు దేనికైనా తగ్గేదే లేదంటున్నారు. అప్పులు చేసి మరీ ఎన్నికల్లో నెగ్గేందుకు సిద్ధమవుతున్నారు. తొలివిడత ఎన్నికలు జరగే గ్రామాల్లో అభ్యర్థులు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుతో గెలిచేందుకు ఎ÷--లాన్ చేస్తున్నారు. మద్దతు ఇచ్చి గెలిపిస్తే ఊరిని బాగు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అయితే గత పక్షం రోజులుగా సాగిన మొదటి విడత ఎన్నికల ప్రచారం మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, కుల సంఘ భవనాల నిర్మాణం పనులపై హామీలు ఇస్తున్నారు. అలాగే తమను గెలిపిస్తే గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు.

## ఇందిరమ్మ చీరల్లో కమీషన్ల కక్కుర్తి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు**

**వరంగల్,డిసెంబర్10(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో, మహిళా సంఘాల పేరుతో తీసుకున్న రూ.450 కోట్ల రుణంలో కమీషన్లకు కక్కుర్తి పడి అతి పెద్ద కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో నిర్వహించిన సర్పంచి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ హామీల అమలులో విఫలమయ్యారని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ పేరుతో ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన బిడ్డల హక్కులను కాలరాసే ప్రయత్నం చేసిందన్నారు. రైతు బంధు, భరోసా పథకం అమలు చేసి రైతులకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి సర్పంచి అభ్యర్థి ప్లలెల పావనిని అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బియ్యాల నళినీదేవి, మాజీ సర్పంచి ఫీర్నాకి రజిత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అనిల్, సోమేశ్వర్ రావు, ధీరజ్ రావు, పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఏకగ్రీవ ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే భేటీ**

**వికారాబాద్,డిసెంబరు10(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులతో బుధవారం తన నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 పంచాయతీలు ఏకగ్రీవం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సదుపాయం, గ్యాస్ సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. పరిగి మీదుగా రైల్వే ట్రాక్ ఏర్పాటుకు సర్వే పూర్తయిందని, త్వరలోనే ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించండి

**బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**మంచిర్యాల,డిసెంబరు10(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తాండూర్ మండలం బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ మద్దతు తీసుకొని పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం మంగళవారం రాత్రి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు.బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన వాగ్దానాలు మర్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. మరోమారు బూటకపు వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని దుర్గం చిన్నయ్య కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులు, తదితరులున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యల వల్ల కాంగ్రెస్ సర్కారుపై రైతులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం రాత్రి తాండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దత్తాత్రేయ రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుర్గం చిన్నయ్య వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. బెల్లంపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే ప్రజలు గుర్తు చేస్తున్నారని, కాంగ్రెస్ పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# ఓటీటీలో .. ఐశ్వర్య రాజేశ్ చుట్టూ తిరిగే మిస్టరీ థ్రిల్లర్!

తెలుగు .. తమిళ భాషల్లో ఐశ్వర్య రాజేశ్ కి మంచి క్రేజ్ ఉంది. అటు థియేటర్స్ నుంచి .. ఇటు ఓటీటీ వైపు నుంచి ఐశ్వర్య రాజేశ్ సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అలాంటి ఐశ్వర్య రాజేశ్ నుంచి ఇప్పుడు మరో తమిళ సినిమా ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. మిస్టరీ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఆ సినిమా పేరే 'థీయావర్ కులై నడుంగ'. నవంబర్ 21వ తేదీన థియేటర్లలో ఈ సినిమా విడుదలైంది. దినేశ్ లక్ష్మణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో, 'మీరా' అనే పాత్రలో ఐశ్వర్య రాజేశ్ కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పాత్రనే కీలకం. సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో సీనియర్ హీరో అర్జున్ నటించాడు. తెలుగులో ఈ సినిమా 'మఫ్టీ పోలీస్' టైటిల్ తో విడుదలైంది. అలాంటి ఈ సినిమా, ఈ నెల 12వ తేదీ నుంచి 'సన్ నెక్స్ట్'లో స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. కథ విషయానికి వస్తే, ఓ పాప్యులర్ రైటర్ దారుణంగా హత్య చేయబడతాడు. ఆతనిని ఎవరు హత్య చేశారు? ఎందుకు చేశారు? అనే విషయాన్ని తేల్చడం కోసం పోలీస్ ఆఫీసర్ గా అర్జున్ రంగంలోకి దిగుతాడు. హత్య కేసు పరిశోధనలో ముందుకు వెళుతున్నా కొద్దీ అతనికి ఆ రైటర్ గురించి తెలిసే నిజాలు ఏమిటి? మీరా పాత్ర నేపథ్యం ఏమిటి? అనేది కథ.

# నాగార్జునపై యాంటీ ఏజింగ్ పరిశోధనలు చేయాలి: విజయ్ సేతుపతి



తమిళ నటుడు విజయ్ సేతుపతి, టాలీవుడ్ కింగ్ నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చిన్నప్పటి నుంచి చూస్తున్నా నాగార్జున వయసులో ఏమాత్రం మార్పు రాలేదని, ఆయనకు అసలు వయసు ఎందుకు పెరగడం లేదో తనకు అర్థం కావట్లేదని చమత్కరించారు. జియో హాట్‌స్టార్ నిర్వహించిన 'సౌత్ అన్‌బాండ్' కార్యక్రమంలో ఈ సరదా సంభాషణ చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో నాగార్జున, మోహన్‌లాల్‌తో కలిసి విజయ్ సేతుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జునను ఉద్దేశించి మాట్లాడుతూ, "నా చిన్నప్పుడు ఆయన ఎలా ఉన్నారో, ఇప్పటికీ అలానే ఉన్నారు. యాంటీ ఏజింగ్‌పై పరిశోధనలు చేసేవాళ్లు ఆయన్ని కొన్ని రోజులు తీసుకెళ్లి పరీక్షలు చేయాలి. ఆయన జుట్టు, ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదు. నాకు మనవళ్లు పుట్టి, వాళ్లు పెద్దవాళ్లయినా సరే నాగార్జున ఇలానే యంగ్‌గా ఉంటారు" అని సరదాగా వ్యాఖ్యానించారు. ఇదే వేదికపై తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న బిగ్‌బాస్ కార్యక్రమం గురించి కూడా విజయ్ సేతుపతి మాట్లాడారు. ఇలాంటి షోలకు యాంకర్‌గా ఉండటం చాలా తేలికని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల ప్రవర్తనను దగ్గర నుంచి గమనించే అవకాశం దొరికిందని తెలిపారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి తమిళ బిగ్‌బాస్ సీజన్ 8కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.




# టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న 'మిస్ యూనివర్స్ ఇండియా 2024'.. ఫస్ట్ లుక్ రిలీజ్

అందాల పోటీల్లో సత్తా చాటిన మరో భామ వెండితెరపై అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. మిస్ యూనివర్స్ ఇండియా-2024 విజేత రియా సింఘా నటిగా తన ప్రయాణాన్ని తెలుగు సినిమాతోనే ప్రారంభించడం విశేషం. కమెడియన్ సత్య హీరోగా, 'మత్తు వదలరా' ఫేమ్ రితేశ్ రాణా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జెట్లీ' చిత్రంలో ఆమె హీరోయిన్‌గా నటిస్తున్నారు. బుధవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రియా సింఘా ఇంటెన్స్ లుక్‌తో, యాక్షన్‌కు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ చిత్రంలో ఆమె 'శివానీ రాయ్' అనే పాత్రను పోషిస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. పోస్టర్‌ను బట్టి చూస్తే, ఆమె పాత్రకు సినిమాలో యాక్షన్‌కు మంచి ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. గుజరాత్‌కు చెందిన రియా సింఘా, 18 ఏళ్ల వయసులోనే మిస్ యూనివర్స్ ఇండియా-2024 కిరీటాన్ని గెలుచుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. అంతకుముందు ఏడాది 'మిస్ టీన్ గుజరాత్', 'మిస్ టీన్ ఎర్త్' టైటిల్స్‌ను కూడా సొంతం చేసుకున్నారు. మిస్ టీన్ గుజరాత్ గెలిచిన తొలి గుజరాతీ అమ్మాయిగా ఆమె గుర్తింపు పొందారు. ఇటీవల జరిగిన 'మిస్ యూనివర్స్-2024' పోటీల్లో టాప్ 30లో నిలిచారు. చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉండే రియా, పాఠశాల రోజుల నుంచే మోడలింగ్‌లో రాణిస్తున్నారు. ఆమె ఒక టెడెక్స్ స్పీకర్ కూడా. పెర్ఫామింగ్ ఆర్ట్స్‌లో ఆమె డిగ్రీ పూర్తి చేశారు.